ప్రజాశక్తి 25/9/2010

# ఇన్నోట్రాన్స్-2010లో 'ఎఫక్ట్రానిక్స్'

**ప్రజాశక్తి - గవర్నరుపేట**

ఎలక్ట్రానిక్స్ వస్తువుల ఉత్పత్తిలో ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన జర్మనీ దేశంలో ప్రతి ఏటా నిర్వహించే ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్‌లో నగరానికి చెందిన ఎఫక్ట్రానిక్స్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ అతి పెద్ద ప్రదర్శనను ఏర్పాటు చేసిందని సంస్థ డైరెక్టర్ ఎంవి.మురళీకృష్ణ తెలిపారు. ఇన్నోట్రాన్స్ - 2010 పేరుతో ఈనెల 21 నుండి 24వ తేదీ వరకూ జరిగిన ఎగ్జిబిషన్‌లో ఎలక్ట్రానిక్స్ రంగంలో వస్తున్న నూతన మార్పులు, ఇప్పటి వరకూ సాధించిన విజయాలను తమ కంపెనీ నిర్వహించిన ప్రదర్శనలో వివరించినట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో భవిష్యత్తులో రానున్న మార్పులపై సంస్థ ప్రతినిధులు దేశ విదేశాల నుండి వచ్చిన ప్రతినిధులకు వివరించారు. ఈ ఎగ్జిబిషన్‌లో ఎఫక్ట్రానిక్స్ సంస్థ రూపొందించిన డేటా లాగర్స్, ఎల్ఇడి డిస్‌ప్లేస్ సిస్టమ్స్, పాయింట్ మెషిన్, హెల్త్ మానిటరింగ్ యూనిట్, బ్యాటరీ మానిటరింగ్ యూనిట్స్, రైల్వే సిగ్నల్ ల్యాంప్స్ గురించి అవి పనిచేసే విధానాన్ని నమూనాలతో ప్రదర్శనలో ఉంచారు. ఎఫక్ట్రానిక్స్ సంస్థ భారతీయ రైల్వే సిగ్నలింగ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో దేశ వ్యాప్తంగా రైల్వేలు వాటి సమాచారం, రైల్వే సమయం వంటి వాటి వివరాలను అత్యంత పకడ్బందీగా రూపొందించడంలో ఎఫక్ట్రానిక్స్ సంస్థ పేరు తెచ్చుకుంది. ప్రదర్శనలో కంపెనీ ప్రతినిధులుగా మరో డైరెక్టర్ బి.సాంబిరెడ్డి, పాల్గొన్నారు.



ప్రదర్శన గురించి విదేశీయులకు వివరణ ఇస్తున్న ఎఫక్ట్రానిక్స్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ సంస్థ డైరెక్టర్ ఎంవి.మురళీకృష్ణ